క్లుప్తంగా

రైస్ మిల్లులు తనిఖీ

ముదిగొండ: మండలంలోని అమ్మపేట, సువర్ణాపురం గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లులను శుక్రవారం తహసీల్దార్ సునీతఎలిజబెత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లర్లలోని రైస్ బ్యాగులను, ధాన్యం బస్తాలను, రికార్డులను పరిశీలించారు. మిల్లర్లకు వచ్చిన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు.

ముత్యాల తలంబ్రాలు పంపిణీ

మధిర: తెలంగాణ ఆర్టీసీ కార్గో ద్వారా భద్రాచలం సీతారాముల ముత్యాల తలంబ్రాలను బుకింగ్ చేసుకున్న భక్తులకు శుక్రవారం మధిర డిపో మేనేజర్ శంకర్‌రావు పంపిణీ చేశారు. రూ.151 చెల్లించి బుకింగ్ చేసుకున్న భక్తులకు ఇంటి వద్దకు వెళ్లి తలంబ్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపర్‌వైజర్లు జీవీ రావు, బీవీ రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జీ.ఆర్.రెడ్డి, మధిర కార్గో ఎగ్జిక్యూటివ్ ఉపేందర్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సత్తుపల్లిరూరల్: ఉపాధిహామీ కూలీలకు రావాల్సిన ఐదు వారాల వేతనాలను, ఫీల్డ్ అసిస్టెంట్లకు రావాల్సిన మూడునెలల వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కొత్తవారికి జాబ్‌కార్డు ఇవ్వకుండా వెబ్‌సైట్ లాక్ చేయడం చట్ట మార్గదర్శకాలకు విరుద్ధమన్నారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల వారిని ఆహార భద్రతకు, సామాజిక భద్రతకు దూరంగా పెట్టే చర్యలకు పాలకులు సిద్ధపడటం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు లక్ష్మీనారాయణ, చిట్టెమ్మ, లక్ష్మి, జ్యోతి, రాంబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చింతకాని: మండలంలోని కొదుమూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహించటం వలన సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మధుర మామిడికి.. మంగు తెగులు !

- మార్కెట్లో పడిపోయిన ధర
- వాతావరణం, తెగుళ్లతో రాలిపోయిన పూత, పిందెలు
- రైతన్నకు తీరని నష్టం
- ఆయిల్ పామ్ సాగుపై మొగ్గు..
- ఉత్తరాది రాష్ట్రాల్లో వేంసూరు మామిడికి మంచి డిమాండ్


మిమిడితోట (ఇన్‌సెట్) మంగు తెగులు సోకిన మామిడి కాయలు

జాతీయ స్థాయిలో గుర్తింపు..

వేంసూరు మండలంలో సాగుచేసే మామిడికి ఉత్తరాది రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంటుంది. ఇక్కడ నేల స్వభావంతో మంచి రుచితో కూడిన మామిడి ఉత్పత్తి వస్తుంది. గతంలో బెట్ట, రాతి నేలల్లో రైతులు మామిడి సాగు చేసేవారు. ఇక్కడి నుంచి ఉత్తారాది రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఆవకాయ మామిడి సైతం వేంసూరు మండలం ప్రసిద్ధి. గతంలో ఎకరాకు ఐదారు టన్నుల దిగుబడి రాగా.. ప్రస్తుతం రెండు టన్నులు కూడా వచ్చే పరిస్థితి లేదు.

వేంసూరు: మామిడి రైతులు ప్రతి ఏడాది చేదు అనుభవాన్నే చవి చూస్తున్నాడు. వాతావరణంలో తేమశాతం ఎక్కువగా ఉండటంతో తేనే మంచు పురుగు ఉధృతి పెరిగి మామిడి కాయల మొదలు దగ్గర నుంచి నల్లటి మచ్చలు ఏర్పడటంతో మామిడి నాణ్యత కోల్పోతుంది. అరకొర దిగుబడి సాధిస్తున్న మామిడి రైతుకు మంగు తెగులుతో లబోదిబో మంటున్నాడు. దీంతో మార్కెట్ల ధర సగానికి పైగ పడిపోతుందని రైతులు వాపోతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది కొంత మేర మంగు తెగులు తక్కువగానే ఉందని, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, వాతావరణంతో మంగు పెరిగే అవశాకం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పురుగు మందుల ఖర్చు రెట్టింపు..

పూత సీజన్‌లో నల్లి పురుగు మామిడి పూతపై చేరడంతో నల్లి పురుగు ఉధృతిని తగ్గించేందుకు రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేసి పురుగు మందులు పిచికారీ చేసినా ప్రయోజనం మాత్రం లేకుండా పోయింది. గతంలో ఎకరాలకు రూ.20వేలు వ్యయం కాగా.. ప్రస్తుతం రూ.40–50 వేల మధ్య ఖర్చు చేస్తున్నారు.

నాలుగేళ్లుగా నష్టాలు..

ప్రకృతి వైపరీత్యాలు చీడపీడలదాడి, ధరలో హెచ్చు తగ్గులు ఇలా ఏదో కారణంతో మామిడి రైతులు ఏటా నష్టపోతూనే ఉన్నారు. నష్టాలు తప్ప లాభాలు లేకపోవడంతో ఏడాదికేడాది మామిడి సాగు విస్తీర్ణం తగ్గుతుంది. నాలుగేళ్లుగా.. రైతులు నల్లి పురుగు, తామర పురుగు, తేను మంచు పురుగు, పేను వంటి పురుగుల ఉధృతితో నష్టపోతున్నారు. దీంతో మామిడితో రైతులు ఏగలేక మామిడిని తొలగించి ఆయిల్ పామ్ సాగుపై మెగ్గ చూపుతున్నారు.

పురుగు ఉధృతితో నష్టం..



ఈ ఏడాది నల్లి పురుగుతో తీవ్రంగా నష్టంపోయాం. మంగు తెలుగు ఉధృతి పెరగడంతో మార్కెట్ ధర సైతం టన్ను రూ.50 వేలు లోపే పలుకుతుంది. ఎకరాకు రెండు టన్నుల లోపే దిగుబడి వస్తుంది.

– తక్కెళ్లపాటి గోపాల కృష్ణ, వేంసూరు

నాలుగేళ్లుగా నష్టాలే..



గత నాలుగేళ్లుగా మామిడి సాగులో పెట్టుబడి పెట్టడం తప్ప లాభం పొందింది లేదు. ధర ఉంటే దిగుబడి ఉండదు.. దిగుబడి ఉంటే ధర ఉండదు. దీంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

– అట్లూరి సత్యనారాయణరెడ్డి, అడసర్లపాడు

ట్రాక్ వెంట ప్రహరీ నిర్మాణం అడ్డగింత


పనులను అడ్డుకుని నిరసన తెలుపుతున్న సీపీఎం, సీపీఐ నాయకులు

మధిర: మధిరలో రైల్వే గేటు వద్ద పాదచారులు రాకపోకలు కొనసాగించకుండా నిర్మిస్తున్న గోడను శుక్రవారం పలువురు అడ్డుకున్నారు. చిరు వ్యాపారులతో కలిసి సీపీఎం, సీపీఐ నాయకులు నిర్మాణ పనులను అడ్డుకోగా నాయకులు మడుపల్లి గోపాలరావు, బెజవాడ రవిబాబు మాట్లాడారు. ట్రాక్ వెంట ప్రహరీ నిర్మిస్తే ప్రజలు, వ్యాపారులు ఇబ్బంది పడే అవకాశమున్నందున యథావిధిగా రాకపోకలకు అవకాశం కల్పించాలన్నారు. కొనసాగించే విధంగా చర్యలు నాయకులు శీలం నరసింహారావు, మందా సైదులు, పడకంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని ఎంపిక చేయాలి..

మధిరలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని రైల్వే, మున్సిపల్ అధికారులు తక్షణమే ఎంపిక చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ సంపత్ కుమార్, రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేశాక బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు మాట్లాడారు. నాయకులు చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరావు, శివరాజు సుమంత్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్సులు పొందాలి

మధిర: కోల్డ్ స్టోరేజీ యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులను పొందాలని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కోరారు. శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో కోల్డ్ స్టోరేజీల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మధిర మార్కెట్లో నిరంతరం అమ్మకాలు, కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నరసింహారావుని వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, సెక్రెటరీ చంద్రశేఖర్, కోల్డ్ స్టోరేజీ అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు రామకృష్ణ, పుల్లారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


దరఖాస్తులు అందించాలి

చింతకాని/ఎర్రుపాలెం: రాజీవ్ యువ వికాస పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ అభ్యర్థులు రెండు సెట్లు సంబంధిత ధ్రువపత్రాలను జత పరిచిన దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయాల్లో అందజేయాలని ఎంపీడీఓలు శ్రీనివాసరావు, సురేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆది, సోమవారాలు సెలవు దినములైనప్పటికి కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని, అభ్యర్థులు తమ దరఖాస్తులను కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం

ఎర్రుపాలెం: గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు వైరా డివిజన్ డీఈ బండి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని మీనవోలు గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. కొత్తపాలెంలో లో వోల్టేజీ నివారణకు గానూ 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మధిర ఏడీఈ అనురాధ, ఏఈ అనూష, మధిర ఏఎంసీ చైర్మన్ నర్సింహారావు తదితరులున్నారు.

'రాజ్యాంగ స్ఫూర్తికి బీజేపీ తూట్లు'


బోనకల్: ముష్టికుంట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బోనకల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగారుస్తుందని ఆత్మాక మిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, మాజీ జెడ్పీటీసీ మోదు గు సుదీర్‌బాబు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పిలుపులో భాగంగా మండలంలోని ముష్టికుంట్లలో శుక్రవారం జైబాపూ, జైబీమ్, జైసంవిధాన్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ కిశోర్, మండల అధ్యక్షుడు దుర్గారావు, సైదానాయక్, సాగేశ్వరరావు, సుబ్బారావు, షాజాహాన్, ముస్తాఫా, మురళి, కోటేశ్వరరావు, శాస్త్రి, ప్రమీలపాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నాయకులు వడ్డె నారాయణరావు, పసుపులేటి దేవేందర్, గోసు మధు, సూరంపల్లి రామారావు, సౌజన్య, కోసూరి శ్రీనివాసరావు, శేఖర్ గౌడ్, తదితరులున్నారు.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఏన్కూరు: కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏన్కూరు. జన్నారం, తిమ్మరావుపేట, అరికాయలపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, తహసీల్దార్ శేషగిరిరావు, ఏఓ నరసింహారావు, ఎంపీడీఓ రమేష్, ఐకేపీ ఏపీఎం వెంకటరామారావు, రాధా రుక్మిణి, వెంకటేశ్వర్లు, దేవ్‌సింగ్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో లబ్ధిదారులకు మేలు


ముదిగొండ: మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ముదిగొండ/సత్తుపల్లిటౌన్: పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరి కొత్త పథకం సన్న బియ్యం లబ్ధిదారులకు ఊరట అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. శుక్రవారం వారు.. ముదిగొండల మండలంలోని గోకినేపల్లిలో, సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడులో సన్న బియ్యం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ముదిగొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి నాగేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మట్టా దయానంద్, దోమ ఆనంద్, గాదె చెన్నారావు, పద్మజ్యోతి, నాగలక్ష్మి, నాగుల్‌మీరా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు రమేష్, కిసాన్‌సెల్ జిల్లా, మండలాధ్యక్షులు భద్రారెడ్డి, ప్రదీప్తబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం


సత్తుపల్లిటౌన్: ర్యాలీలో పాల్గొన్న ఐసీడీఎస్ సీడీపీఓ కనకదుర్గ

సత్తుపల్లిటౌన్: పోషకాహారంతోనే తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ కనకదర్గ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారిపేట సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రజిని, అంగన్‌వాడీ టీచర్లు విజయమ్మ, వెంకటమ్మ, సత్యావతి, ఫాతిమాబి పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, సుజాత పాల్గొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎమ్‌లు, ఆశాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నికులాల వారికి సభ్యత్వాలు ఇవ్వాలి

వైరా/కొణిజర్ల: మత్స్యశాఖ నూతనంగా తీసుకొచ్చిన జీఓను రద్దు చేసి అన్ని కులాల వారికి చెరువుల్లో చేపలు పట్టుకునేలా సభ్యత్వాలు మంజూరు చేయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిరెడ్డిని పలువురు కోరారు. కాంగ్రెస్ నాయకుడు పరికపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యా శుక్రవారం పెద్ద మునగాల మత్స్యకారులు మంత్రికి ఖమ్మంలో వినతిపత్రం అందజేశారు. ముదిరాజ్ కులస్తులు లేని గ్రామాల్లో ఇతర బీసీ కులస్తులకు అవకాశం కల్పించేలా జీఓ మార్పు చేయించాలని మత్స్యా సహకార సంఘం సభ్యులు పిట్టల వెంకటేశ్వర్లు, బోడ శ్రావణ్, నాయకులు గడల నరేంద్రనాయుడు, రావు, చినబాబు తదితరులు విజ్ఞప్తి చేశారు. కాగా, వైరాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు అయిలూరి మోహనరెడ్డి కుమారుడు తేజరెడ్డి వివాహాన్ని పురస్కరించుకుని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు. కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, శీలం వెంకటనర్సిరెడ్డి, కట్ల రంగారావు, దార్న శేఖర్, బీడీకే రత్నం, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅంకమ్మతల్లి ప్రభ బండి ఊరేగింపు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లి గ్రామంలో శ్రీఅంకమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవాల సందర్భంగా శుక్రవారం గ్రామంలో అమ్మవారి ప్రభ బండిని ఊరేగించారు. ప్రతి ఇంటి నుంచి ప్రసాద, ధూప నైవేద్యాలు అమ్మవారికి సమర్పించారు.

అన్నారుగూడెంలో అమ్మవార్ల..


అమ్మవార్లను ఊరేగిస్తున్న భక్తులు

తల్లాడ: అంకమ్మ జాతర సందర్భంగా అన్నారుగూడెంలో శుక్రవారం అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దరావమ్మల ఊరేగింపు ఘనంగా జరిగింది. అంకమ్మ జాతర ప్రారంభం సందర్భంగా ప్రభలతో అమ్మవార్లను 24 గంటల పాటు గ్రామంలో ఊరేగింపు నిర్వహిచగా.. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

సామాజిక ఉద్యమ నేత పూలే


మధిర: నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు


సత్తుపల్లిటౌన్: పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, నాయకులు


వైరా: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మధిర: జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మధిరలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి గోపాలరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

బోనకల్: తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ పున్నం చందర్ పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది నవీన్, మైతిలీ, ఉపేందర్, కోటేశ్వరి, రజిత పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని గాంధీసెంటర్‌లో నవతరం సంఘం, బీజేపీ మండల కమిటీల ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. నవతరం మండల కమిటీ అధ్యక్షుడు లోకేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమేష్, బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు నర్సింహారావు, జిల్లా నాయకుడు కోటేశ్వరరావు, జనసేన మండలఅధ్యక్షుడు నాగేశ్వరరావులు పూలే చిత్రపటానికి నివాళి అర్పించారు.

చింతకాని: చింతకానిలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉపేందర్, ప్రచార కార్యదర్శి దిలీప్, విద్యార్థి నాయకుడు రాంబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైరా: అణగారిన వర్గాల కోసం విద్యను ఆయుధంగా మలచిన సామాజిక వేత్త జ్యోతీబా పూలే అని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వైరా సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొంతు రాంబాబు, సుంకర సుధాకర్, సమత, రజిత, వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, సుధాకర్, రామారావు, మధు పాల్గొన్నారు.

కొణిజర్ల: కొణిజర్లలో జ్యోతీబా పూలే విగ్రహానికి పలు సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పూలే ఆశయ సాధనకు అందరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహారావు, చెన్నారావు, కమల్‌పాషా, సామేలు, రవీందర్‌రెడ్డి, కుమారి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: కల్లూరులోని సెంటర్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద.. పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, రిటైర్డ్ ఆర్‌సీఓ పుల్లయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు, కాంగ్రెస్ నాయకులు చందర్‌రావు, భరత్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్కిరాల నాగరాజు, వెంకటేశ్వర్‌రావు, రవి, శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం

- ఫొటోగ్రాఫర్ కుటుంబానికి రూ.1.60 లక్షలు..


గోపాలకృష్ణమాచారి కుటుంబానికి నగదు అందిస్తున్న కమిటీ సభ్యులు

ఎర్రుపాలెం: మండలకేంద్రానికి చెందిన తాటికొండ గోపాలకృష్ణమాచారి(53) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల జిల్లా కమిటీ సభ్యులు తాము ఏర్పాటు చేసుకున్న భరోసా స్కీం ద్వారా మృతుడి కుటుంబానికి రూ.1.60లక్షలను శుక్రవారం అందించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు మారగాని వెంకట్, కమిటీ సభ్యులు పార్వతి, అశోక్, తిరుపతిరావు, మురళీధర్, మహేష్, హరినాథ్, ముత్యాలరావు తదితరులున్నారు.

- వెటర్నరీసైన్స్ విద్యార్థికి రూ.లక్ష ..



విద్యార్థి తల్లిదండ్రులకు చెక్కు అందిస్తున్న రామారావు

కల్లూరు: మండలంలోని కర్రాలపాడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు సాతునూరి శ్రీనివాసరావు, కమలకుమారి దంపతుల చిన్న కుమారుడు ప్రణీత్ వరంగల్ జిల్లా మామునూరులో వెటర్నరీ సైన్స్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఫీజులు చెల్లించే స్థోమత లేక స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావును సంప్రదించగా.. రామారావు వారి స్థితిగతులు పరిశీలించి ఫౌండేషన్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లి, వారి సహాయంతో విద్యార్థి తల్లిదండ్రులకు శుక్రవారం రూ.లక్ష చెక్కు అందించారు.

సంక్షిప్త సమాచారం

- **న్యూలిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రతిభ**

వైరా: న్యూఢిల్లీకి చెందిన సిల్వర్‌జోన్ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లిష్ ఒలిపియాడ్‌లో వైరా శాంతినగర్‌లోని న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు తెలిపారు. తమ విద్యార్థులు 18బంగారు, 17 వెండి, 9 మందికి బ్రాంజ్ పతకాలు సాధించారని వెల్లడించిన ఆయన శుక్రవారం వారిని అభినందించారు. ప్రిన్సిపాల్ షాజీ మ్యాథ్యూ, ఏఓ నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- **లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం**

మధిర: మండలంలోని రొంపిమల్ల గ్రామానికి చెందిన గొల్లమందల చైతన్య మోహన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లఘు చిత్రం షూటింగ్‌ను హైదరాబాద్‌లో శుక్రవారం ప్రారంభించారు. ఓయ్ జానూ అనే ఓటీటీ చిత్ర ముహూర్తపు షాట్‌ను కోర్టు మూవీ ఆర్టిస్ట్ రాజశేఖర్ (తెలంగాణ మూవీ ఆర్టిస్ట్ అండ్ టెలివిజన్ ఆర్టిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్) చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టిస్టులు, డైరెక్షన్ డిపార్ట్ మెంట్, కెమెరా డిపార్ట్ మెంట్ పాల్గొన్నారు.

- **హోలీ ట్రినిటీ చర్చిలో తపస్కాల దీక్ష**

వైరా: వైరా శాంతినగర్‌లోని హోలీ ట్రినిటీ చర్చిలో శుక్రవారం ఫాదర్ జ్వాన్నేసు ఆధ్వర్యంలో ఒక్క రోజు ఉపవాస ప్రార్థన కూడికలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ శిలువమార్గ ప్రదర్శన చేశారు. ఉపవాసం ఉన్నప్పుడు దేవుడికి దగ్గరగా ఉండి ప్రార్థన చేయాలని ఫాదర్ జ్వాన్నేసు సందేశమిచ్చారు.

- **విద్యుత్ స్తంభం ఏర్పాటు..**

సత్తుపల్లి: ఎట్టకేలకు విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. గురువారం 'సాక్షి'లో ప్రచురితమైన 'పొంచి ఉన్న ప్రమాదం'కథనానికి విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. దీంతో శుక్రవారం ఒరిపోయిన విద్యుత్‌స్తంభాన్ని తొలగించి కొత్త విద్యుత్‌స్తంభాన్ని ఏర్పాటు చేసినట్లు పట్టణ విద్యుత్‌శాఖ ఏఈ శరత్ బాబు తెలిపారు.

- **జేసీబీతో మురుగు తొలగింపు**

సత్తుపల్లి: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌నగర్‌లోని అయ్యప్పగుడి పక్కన మురుగు నీటి కాలువ నుంచి డ్రెయినేజీలో చెత్త పెరుకుపోయి మురుగు రోడ్డుపైకి వస్తుంది. ఈ విషయాన్ని 'సాక్షి'ఫోన్‌ఇన్ కార్యక్రమంలో స్థానికులు ప్రస్తావించగా మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహా శుక్రవారం పరిశీలించి జేసీబీతో చెత్త తొలగించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాబురావు, షరీఫుద్దీన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

- **టీపీబీఓగా చింతనిప్పు స్నేహిత..**

సత్తుపల్లిటౌన్: మండలంలోని లాలాపురంకు చెందిన చింతనిప్పు స్నేహిత సత్తుపల్లి మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీస్‌గా నియమితులయ్యారు. ఈమె 2023లో పరీక్ష రాయగా ఉత్తీర్ణత సాధించి టీపీబీఓగా ఎంపికైంది. నియామక పత్రాన్ని కమిషనర్ కె.నర్సింహాకు అందించారు.

- **రైతులు పోరాటం చేయాలి**

వైరా: సమస్యల పరిష్కారానికై రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని అఖిల భారత్ కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ కమిటీ సభ్యుడు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఏఐకేఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వైరా సీపీఎం కార్యాలయంలో సంఘం పతాకాన్ని సీనియర్ రైతు కొత్తా సీతారామయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామారావు, చలపతిరావు, పురుషోత్తం, సమత, కృష్ణవేణి, మల్లిఖార్జున్, నరసింహారావు, ఖాజా, సీతారాములు పాల్గొన్నారు.

- **కార్యదర్శికి వినతి**

వైరారూరల్: మండలంలోని పాలడుగు గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. సీపీఎం ఆధ్వర్యంలో జీపీ ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామస్తులు వీధి దీపాలు, మంచినీరు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి వీరభద్రం, సుధాకర్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను జయప్రదం చేయండి


కారేపల్లి: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా: ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ వైరా పట్టణ అధ్యక్షుడు రవి, మాజీ ఎంపీపీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణార్జునరావు, సీతారాములు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగేశ్వరరావు, ప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి: కారేపల్లి వైఎస్‌ఎస్ గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ పాల్గొని మాట్లాడారు. ప్రతీ కార్యకర్త రజతోత్సవ సభ విజయవంతానికి సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు జగన్‌నాయక్, వీరేందర్, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ రమేష్, బీఆర్‌ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు గౌసుద్దీన్, మాజీ ఎంపీటీసీ వసంత, సోమందుల నాగరాజు పాల్గొన్నారు.

తల్లాడ: సభను విజయవంతం చేయాలని తల్లాడ మండలంలో విస్తృత ప్రచారంలో భాగంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నూతనకల్ గ్రామంలో వాల్ రైటింగ్ కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వీరమోహన్‌రెడ్డి, శ్రీనివాసరావు, లక్ష్మణ్‌రావు పాల్గన్నారు.

ముదిగొండ: ముదిగొండలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మధిర నియోజకవర్గ ఇన్‌చార్జీ కమల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే కోటేశ్వరరావుల పాల్గొన్నారు. అనంతరం పార్టీ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు ప్రసాద్, హరిప్రసాద్, వెంకన్న, సీతారామయ్య, లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.